News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :192 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మంత్రివర్గ రేసులో ఆ ముగ్గురు!

- బీజేపీ కొత్త జాతీయ కమిటీలో కె.లక్ష్మణ్, డీకే అరుణకు దక్కని చోటు
- కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణ నుంచి ఒకరిద్దరికి పదవులు లభిస్తాయని ప్రచారం
- రేసులో ఈటల, ధర్మపురి అర్వింద్, గోడెం నగేశ్ పేర్లు ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ



న్యూఢిల్లీ

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సోమువారం ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జాతీయ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో జరిపిన ఈ మార్పుచేర్పుల్లో జాతీయ ఓబీసీ మోర్చా - మిగతా3లో



## పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం

- 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్ట్ చేశాం
- అమిత్ షా కీలక ప్రకటన
- దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- ఐఎస్ఐ మద్దతు గల షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు ప్రకటన
- తద్వారా విధ్వంసర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు వెల్లడి

## విద్య, వైద్యానికి ప్రాధాన్యం

- పదేళ్లలో పేదల ఆస్పత్రులు కట్టలేదేం?
- కూలిపోయే స్థితిలో ఉన్న ఉస్మానియాను నిర్వీర్యం చేశారు
- సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లలో ఆస్పత్రుల నిర్మాణం మర్చిపోయారు
- వరంగల్‌లో పెద్ద మాటలు చెప్పి ఉన్న ఆస్పత్రిని కూల్చేశారు
- సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం



హైదరాబాద్

'కూలిపోయే పరిస్థితిలో ఉన్న వందేళ్ల నాటి ఉస్మానియా ఆస్పత్రిని తిరిగి నిర్మించాలని పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఆలోచన చేయలేదు. సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లలో కొత్త ఆస్పత్రులకు టెంకాయ కొట్టి వాటి నిర్మాణం మర్చిపోయారు. వరంగల్‌లో పెద్ద మాటలు చెప్పి ఉన్న ఆసుపత్రిని కూల్చేశారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే వాళ్ల పార్టీ నాయకుడిని తీసుకొచ్చి ఇక్కడ (టిమ్స్ ఆస్పత్రి) కలియ దిరిగారు. దీన్ని మేం కట్టాం.. రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నాడన్నారు. నువ్వు నిజంగా కడితే రిబ్బన్ కట్ చేయడానికి పదేళ్లలో సమయం దొరకలేదా? కేసీఆర్ నాకు సాయం చేసినా - మిగతా3లో



## బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం


- పురందేశ్వరికి ఉపాధ్యక్ష పదవి
- ప్రధాన కార్యదర్శులుగా 8 మంది
- బీజేపీ జాతీయ నూతన కార్యవర్గం ప్రకటించిన నితిన్ నబీన్
- 13 మందికి బీజేపీ ఉపాధ్యక్ష పదవులు
- 8 మందికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవులు



## త్వరలోనే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలో భారత్ స్వయం సమృద్ధి

- అశ్విని వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు
- కీలక ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్లలో స్వయం సమృద్ధి సాధిస్తున్న భారత్
- ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్ చైనాకు ఎగుమతి చేస్తున్న భారత పరిశ్రమలు
- ఎన్‌క్లోజర్లు, ఆప్టికల్ ట్రాన్స్‌సీవర్స్, ఆనోడ్ మెటీరియల్స్‌లోనూ ఆత్మనిర్భరత

## 'సర్' ముసాయిదా జాబితా విడుదల



- సర్ డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి
- 92 లక్షల మందికి నోటీసులు ఇస్తామని వెల్లడి
- నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16 తుదిగడువు
- 60 లక్షల అనామలీస్‌తో పాటు 32 లక్షల నోమ్యాపింగ్ ఓట్లకు నోటీసు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ముసాయిదా జాబితా విడుదలైంది. బీఎల్‌వోలు డిజిటలైజ్ చేసిన సమాచారం ఆధారంగా ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. 2కోట్ల 64 లక్షల 87వేల ఓట్లను ముసాయిదాలో పొందుపర్చారు. ఇది 78.30శాతంగా ఉంది. ఇందులో 92లక్షల మందికి నోటీసులిస్తామని సీఈవో(ఎన్నికల ప్రధానాధికారి) సుదర్శన్ రెడ్డి తెలిపారు. 60 లక్షల అనామలీస్ తో పాటు 32 లక్షల నోమ్యాపింగ్ ఓట్లకు నోటీసులివ్వనున్నారు. నోటీసు ప్రక్రియ నెల రోజు పాటు కొనసాగుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఆ తర్వాత మరో నెల పాటు అభ్యంతరాలు, వివరణలు తీసుకుంటారు. ప్రక్రియ అంతా ముగిశాక తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో భాగంగా మరో ప్రక్రియ మొదలైంది. జూన్ 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పర్యవేక్షణలో బీఎల్‌ఓలు 3.38 కోట్ల ఎన్యుమరేషన్ పత్రాలను అందించారు. అందులో తిరిగి 2.64 కోట్లకు పైగా ఫారాలు తిరిగి రావడంతో బీఎల్‌ఓలు వాటిని డిజిటలైజ్ చేశారు. 73లక్షలకు పైగా ఓట్లు తగ్గిపోయాయి. ఇందులో అబ్సెంట్, షిఫ్టింగ్, డెత్, డూప్లికేట్) వంటి కారణాలతో పత్రాలు రాలేదు. వీటి మొత్తం 21.70శాతంగా ఉంది. ఇందులో చనిపోయిన వాళ్లు 9లక్షల 22వేల 229 పర్మినెంట్లీ - మిగతా3లో



## నిషేధిత భూములపై టోల్‌ఫ్రీ

- 22(ఏ) భూముల అప్‌డేట్‌లో పొరపాటు
- అధికారుల తరపున క్షమాపణలు కోరిన మంత్రి పొంగులేటి
- ప్రైవేటు ఆస్తులను 22(ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని హామీ
- 22(ఏ) జాబితా ఫిర్యాదుల పరిష్కారం కోసం 18005994788 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు



## అణు ప్రమాదంలో న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం కోర్టులను నిరోధిస్తుందా?

- ఈ చట్టం కింద ఏర్పాటు చేసే నియంత్రణ మండలిలో సభ్యులను నియమించే ప్రక్రియలో ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణ లేదనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆదేశం



## 2014 నుంచి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు

- ఝార్ఖండ్ సర్కార్ సంచలన నిర్ణయం
- 2014 నుంచి జరిగిన అన్ని పరీక్షలపై సమగ్ర విచారణకు ఆదేశం
- అన్ని పరీక్షలు, ప్రకటించిన ఫలితాలు, ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్టు సహా ఆ సంస్థకు సంబంధించిన ప్రతిదానినీ రద్దు
- కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి చేసిన సవరణలపై చర్చించడానికి త్వరలో సమావేశమవుతాం.

# విద్య, వైద్యానికి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

చేయకున్నా అలాంటి కొడుకును తెలంగాణకు ఇచ్చినందుకు నాకు మేలు జరిగింది. నీ (కేసీఆర్) కొడుకు అట్లనే ఉండాలి.. అబద్ధాలు చెప్పాలి. అప్పుడే నిజాలు ప్రజలకు అర్థమవుతాయి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 1,082 పడకల (సూపర్ స్పెషాలిటీ) డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్)ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

### మీ ఫాంహౌస్‌లు ఏమైనా ఆగాయా?

'కేసీఆర్‌కు ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాల్లో ఫాంహౌస్.. ఆయన కుమారుడికి జన్వాడలో వంద ఎకరాల్లో ఫాంహౌస్.. ఆయన చెల్లికి శంకర్‌పల్లిలో 50 ఎకరాల్లో, బావ మొయినాబాద్‌లో 20 ఎకరాల్లో ఫాంహౌస్ కట్టుకున్నారు. అందులో ఏదైనా ఆగిందా? పేదల ఆస్పత్రులు ఏవైనా పూర్తి చేశారా? ఇంత కూడా ఆత్మపరిశీలన చేయకుండా సమాజం గమనిస్తుందని సిగ్గు పడకుండా నోటికొచ్చిన అబద్ధాలు చెప్పి బతకాలను కుంటున్నారు. ఇకనైనా మీ బుద్ధి మారాలి. కరువు రావాలని అఘోర దీక్షలు, రైతులు చచ్చిపోవాలని చేతబడులు చేయించడం మానాలి. మీరు సంపాదించిన రూ. లక్ష కోట్లలో నియోజకవర్గానికి రూ. 10 కోట్లో లేదా రూ. 20 కోట్లో ఖర్చు చేస్తే.. నల్లమల, ఆదిలాబాద్ అడవుల్లో సేవలందిస్తే మీరు చేసిన పాపాలు తగ్గుతాయి'అని సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### విద్య, వైద్యానికి ప్రాధాన్యం..

ప్రజాపాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం, అభివృద్ధిని ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నామని సీఎం రేవంత్ చెప్పారు. ఇప్పటివరకు 16 వేల మంది వైద్య సిబ్బందిని నియమించామన్నారు. వైద్యంపై ఖర్చును సంక్షేమం, ఖర్చు కింద చూడటం లేదని.. భవిష్యత్తు కోసం పెట్టుబడి పెడిగా చూస్తున్నామని తెలిపారు. 'ప్రస్తుతం విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారాయి. పేదలు కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరితే ఆస్తులమ్మినా సరిపోక కిడ్నీలు అమ్ముకొనే పరిస్థితి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అవగాహనతో ప్రజలకు ఉచిత, నాణ్యమైన వైద్యం అందించాలని నిర్ణయించింది. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే గుండె, కిడ్నీ బాగుండాలి. ఇందులో భాగంగానే మర్రి చెన్నారెడ్డి పేరుమీద వైద్య సాయం అందుబాటులోకి తెచ్చాం'అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 32 నెలల పాలనలో ఆరోగ్యశ్రీ కోసం రూ. 2,700 కోట్లు కేటాయించామని, సీఎంఆర్‌ఎఫ్ రూ. 2,526 కోట్లు ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. ప్రజాప్రభుత్వంలో వైద్యం కోసం రూ. 21,800 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

### 10 వేల పడకలు అందుబాటులోకి..

రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యంతో ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గోషామహల్‌లో 2 వేల పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాదిన్నరలోగా.. 2027 డిసెంబర్ 9 నాటికి ఉస్మానియా ఆస్పత్రి, ఎల్బీ నగర్‌లో, అల్వాల్‌లో ఇలా ప్రతి ఆరు నెలలకో ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభిస్తామని చెప్పారు. దీనివల్ల 10 వేల ఆసుపత్రి పడకలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఆయా ప్రభుత్వ ఆస్పత్రులను నిమ్స్, ఎయిమ్స్‌తో పోటీ పడి సేవలందించేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. రోగులకు ఉచిత భోజనం, రోగుల సహాయకులకు డార్మిటరీలు, ఇతర వసతులు కల్పిస్తామని వివరించారు.

### అదనంగా పనిచేసే వైద్యులకు ఇన్సెంటివ్‌లు

ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులను అదనపు సమయం పనిచేయాల్సిందిగా సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అలా పని చేసే వారికి ఇన్సెంటివ్‌లు ఇస్తామన్నారు. ప్రభుత్వ వైద్యుల నైపుణ్యాన్ని, నేర్పరితనాన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరే పేషెంట్ల కోసం ఉపయోగించుకోవాలని.. ప్రభుత్వం ఇన్సెంటివ్‌లు ఇవ్వకపోవడం వల్ల వారు ప్రైవేటు ప్రాక్టీస్ చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అందువల్ల ఉన్నతాధికారులు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కష్టం వస్తే తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ అన్న అండగా ఉన్నాడన్న విశ్వాసం ప్రజలకు కల్పించాలని చెప్పారు. అంతకుముందు టిమ్స్ ఆస్పత్రిలో వార్డులు, ఓపీ, ఓటీలలో సహచర మంత్రులు, అధికారులతో కలిసి సీఎం కలియతిరిగారు. సిబ్బందితో మాట్లాడారు. ఒక్కో వార్డును ఒక్కో మంత్రి, ఎమ్మెల్యేతో ప్రారంభోత్సవం చేయించారు. సురక్షిత ఆహారం, నాణ్యమైన మందులే లక్ష్యంగా టీజీ సేఫ్, ఆరోగ్య దీపిక పాలిక్లినిక్‌లను ప్రారంభించారు.

### కోటి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ: డిప్యూటీ సీఎం భట్టి

రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు ఏడాదికి రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో 2023 నుంచి రూ. 8,923 కోట్లను ఆస్పత్రుల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. 'కానీ మేం చేసిన ప్రతి పని తామే చేశామని చెప్పుకొనే తప్పుడు సంస్కృతితో సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేసుకునే ప్రతిపక్షం రాష్ట్రంలో తిరుగుతోంది'అని బట్టి విమర్శించారు. ప్రజారోగ్యం కోసం అక్టోబర్ నుంచి జులై వరకు యాక్సలరేటెడ్ పేమెంట్స్ చేయాలనే ఆలోచనతో రూ. 1,452 కోట్లు నిధులు కేటాయించినట్లు చెప్పారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రజారోగ్యం కోసం ఖర్చు చేసింది రూ. 70 కోట్లు మాత్రమేనన్నారు.

### పేదల ఆరోగ్య రక్షణ మా ప్రభుత్వానిది: మంత్రి దామోదర

పేదల ఆరోగ్య రక్షణ తమ ప్రభుత్వానిదేనని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ కింద రూ. కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల వరకు బలోపతం చేశామని తెలిపారు. గాంధీ, పేట్లబురుజు ఆస్పత్రుల్లో ఉచితంగా ఐవీఎఫ్ సేవలు అందిస్తున్నామని.. రాబోయే పదేళ్లలో తలసేమియారహిత రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని లక్ష్యంగా పెటుకున్నామని మంత్రి దామోదర తెలిపారు. మూడు టిమ్స్ ఆస్పత్రులతోపాటు నిమ్స్, ప్రతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో 100 పడకలను ఇంటర్నేషనల్ బెడ్స్ వింగ్ కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రొ.కోదండరాం, బల్మూరి వెంకట్, రహమత్ బేగ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, టిమ్స్, నిమ్స్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' ముసాయిదా జాబితా విడుదల

-మొదటిపేజీ తరువాయి

షిఫ్టింగ్, అబ్సెంట్, ఇతరులు 57లక్షల 46వేల 803మంది ఉన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఓటర్ల జాబితాలో నమోదు చేసుకున్న 6.70లక్షల మంది మందికి పైగా ఉన్నారు.

### 92 లక్షల మందికి నోటీసులు


ఇతర రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉండి లేదా 10వ తేదీ లోపు ఎన్యుమరేషన్ పత్రాన్ని తిరిగి ఇవ్వకపోవడం, లేదా ఓటరుగా రిజిస్టర్ చేసుకోవడానికి ఓటరు ఆసక్తి చూపించకపోవడం లాంటి కారణాలు ఎన్నికల అధికారులు చూపిస్తున్నారు. అర్హత గల ఓటర్లు ఫారం 6 ద్వారా డిక్లరేషన్ ఇచ్చి తమ ఓటును పొందొచ్చని చెబుతున్నారు. ముసాయిదా జాబితాలోని 2కోట్ల 64లక్షల మంది ఓటర్లలో 92లక్షల మందికి నోటీసులివ్వాలని ఎన్నికల అధికారులు నిర్ణయించారు.

ఇందులో అనామలీస్, నో మ్యాపింగ్ వంటి కారణాలతో నోటీసులివ్వనున్నారు. ముసాయిదా జాబితాకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. నోటీసులు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. గడువు తక్కువగా ఉందని దీన్ని పెంచాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రధాన ఎన్నికల అధికారిని కోరారు.

### ఆ పత్రాల్లో ఏదో ఒకటి సబ్‌మిట్ చేస్తే చాలు

నోటీసులు జారీ చేయనున్న 92 లక్షల మందిలో 60లక్షల మందికి పైగా ఓటర్లు అనామలీస్‌గా గుర్తించారు. 2002 లో ఓటు వివరాలు సమర్పించినప్పటికీ సమాచారం సరిగ్గా లేకపోవడంతో ధ్రువీకరణ కోసం వాళ్లకు నోటీసులు జారీ చేస్తున్నారు. మిగతా 32 లక్షల మంది ఓటర్లు 2002 వివరాలు సమర్పించలేదు. వాళ్ల కుటుంబ సభ్యుల వివరాలు పొందుపర్చలేదు. వీళ్లందరినీ అన్ మ్యాపింగ్ కింద పేర్కొన్నారు. వీళ్లందరికీ సెప్టెంబర్ 16వ తేదీ వరకు బీఎల్?వోల ద్వారా నోటీసులు జారీ చేయనున్నారు. అక్టోబర్ 15వ తేదీ వరకు వీటిపై అభ్యంతరాలు, వివరణ తీసుకోనున్నారు. నోటీసులు వస్తే దానికింద కేంద్రం ఇది వరకే సూచించిన 11 పత్రాల్లో ఏదో ఒకదాన్ని సమర్పిస్తే సరిపోతుందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

నోటీసులు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా ఓ ఒక్క ఓటును కూడా ముసాయిదా జాబితాలో నుంచి తొలగించమని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. నోటీసు ఇచ్చి దర్యాప్తు చేసి సరైన కారణాలు చూపిన తర్వాతనే ఓటు తొలగింపు ఉంటుందంటున్నారు. ముసాయిదా జాబితాలో ఓటు తొలిగింపు సంతృప్తికరంగా లేకపోతే సదరు ఓటరు జిల్లా ఎన్నికల అధికారి వద్ద కూడా అప్పీలు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వివరించారు.



సర్ జాబితాలో మీ పేరుందో లేదో చెక్ చేసుకోవడానికి ఈ లింక్‌పై క్లిక్ చేసి తెలుసుకోండి

### సర్ డ్రాఫ్ట్ జాబితాలో మీ పేరుందో లేదో ఇలా చెక్ చేసుకోండి :

'సర్' డ్రాఫ్ట్ జాబితాను ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ముసాయిదా జాబితాలో ఓటు ఉందో లేదో తెలుసుకోవడం ఎలా అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ముందుగా ఎన్నికల కమిషన్ అధికారిక వెబ్‌సైట్ https://www.eci.gov.in/ వెబ్‌సైట్‌ను సందర్శించండి

అక్కడ డిస్‌ప్లే అవుతున్న ఆప్షన్లలో ఎస్ఐఆర్-2026 డౌన్‌లోడ్ ఎలక్టోరల్ రోల్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి

ఆ తర్వాత ఓపెన్ అయ్యే విండోలో మీ రాష్ట్రాన్ని ఎంచుకోవాలి

తర్వాత మీ జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం, లాంగ్వేజ్?ను ఎంపిక చేసుకోవాలి

పై విధంగా చేసిన తర్వాత మీకు ఓటరు జాబితాలు వరుసక్రమంలో కనిపిస్తాయి

అందులో మీ పార్ట్?నంబర్, పేరు వివరాలు సెలక్ట్? చేసి పైనున్న క్యాప్చాకోడ్ ఎంటర్ చేయాలి

డౌన్‌లోడ్ ఆప్షన్‌పై క్లిక్ చేయగానే మీ ఓటరు జాబితా పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ అవుతాయి

దాంట్లో మీ సీరియల్ నంబర్‌తో లేదా మీ పేరుతో చెక్? చేసుకోవచ్చు.

రాజకీయపార్టీల ప్రతినిధులతో ఎన్నికల సీఈవో సమావేశం : ఓటరు ముసాయిదా జాబితా విడుదల నేపథ్యంలో పలు రాజకీయపార్టీల ప్రతినిధులతో తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సర్ ప్రక్రియలో తదుపరి కార్యచరణపై సీఈవో సుదర్శన్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు హాజరయ్యారు. సర్? ప్రక్రియలో పార్టీలు చేపట్టాల్సిన తదుపరి కార్యచరణపై సుదర్శన్? రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు.

# కరీంనగర్ డెయిరీ పేరు మార్పుపై పాడి రైతుల ఆందోళన

**కరీంనగర్ :** సమస్యలతోపాటు రికార్డుల్లో కరీంనగర్ డెయిరీ పేరు మార్పుపై పాడి రైతాంగం కదం తొక్కింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు, ఫ్లెక్సీలు, కళాకారుల ఆట, పాటలు, డప్పు చప్పుళ్లతో నిరసన వ్యక్తం చేసింది. కరీంనగర్ పద్మనగర్‌లోని కరీంనగర్ డెయిరీ నుంచి కలెక్టరేట్ వరకు వేలాదిమంది పాదయాత్ర నిర్వ హించి నినాదాలతో హోరెత్తించారు. కలెక్టర్ చి త్రామిశ్రాకు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ సీహెచ్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ పాడి రైతులతో నడిచే కరీంనగర్ డెయిరీని ప్రోత్సహించాల్సిందిపోయి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగుతోందన్నారు. సర్వే నంబర్ 194లో 22.18 ఎకరాలు కరీంనగర్ డెయిరీ భూములుండగా అందులోని 11.32 ఎకరాలను కో ఆపరేటివ్ ఫెడరేషన్ పేరిట మార్చడం దుర్మార్గమని మండిపడ్డారు. 2018 వరకు లీటరుకు రూ.4 ఇన్సెంటివ్ ఇచ్చారని, ఎనిమిదేళ్లుగా ఇవ్వకపోవడం శోచనీయమ న్నారు. భూములను వెంటనే డెయిరీ పేరిట మార్చాలని డిమాండ్ చేశారు. టెండర్లలోనూ డెయిరీకి అన్యాయం చేశారని, లీటరు రూ.62కు ఇస్తామని టెండర్ వేస్తే లీటరుకు రూ.64.50కి ఇస్తామన్న ఫెడరేషన్‌కు ఇచ్చారని, అలాగే దేవాలయాలకు రూ.600కు ఇస్తామని డెయిరీ చెబితే.. రూ.609కి ఇస్తామన్న ఫెడరేషన్‌కు ఇచ్చారని, ఇది కక్షపూరిత చర్య కాదా? అని రాజేశ్వర్‌రావు ప్రశ్నించారు. ఈ ఆందోళన ఆరంభం మాత్రమేనని, ప్రభుత్వం స్పందించని క్రమంలో లక్షమంది రైతులతో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



డెయిరీ పాలకవర్గంతోపాటు సుమారు 4 వేల మంది పాడి రైతులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ రేసులో ఆ ముగ్గురు!

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు చోటు దక్కలేదు. అయితే ఈ 'విరుగుట' వెనుక బీజేపీ అధిష్టానం ఒక పెద్ద 'పెరుగుట' వ్యూహాన్నే అమలు చేస్తోందన్న విశ్లేషణలు ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

### ముందే సంకేతాలు అందాయా?

ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ తెలంగాణ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో జాతీయ కమిటీ పునర్వ్యవస్థీకరణ, రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ భేటీలోనే కొత్త జాతీయ బృందంలో తెలంగాణ నేతలకు చోటు ఉండకపోవచ్చనే సంకేతాలు ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

### కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై దృష్టి?

జాతీయ కమిటీలో తెలంగాణకు పదవులు దక్కకపోవడానికి త్వరలో జరగబోయే కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణే ప్రధాన కారణమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండు పదవులు నిర్వహించేందుకు వీల్లేదు. జాతీయ కార్యవర్గ పదవుల కంటే కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనతోనే అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. తెలంగాణ నుంచి ఒకరిద్దరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

### మంత్రివర్గ రేసులో ఆ ముగ్గురు!

కేంద్ర కేబినెట్ రేసులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందుర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేశ్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీసీ సామాజికవర్గానికి చెందిన ఈటల సీనియర్ నేత కావడం, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండటంతో ఆయనకు బెర్త్ ఖాయమనే ప్రచారం సాగుతోంది. అలాగే నిజామాబాద్‌లో వరుసగా రెండోసారి గెలిచి బలమైన నాయకుడిగా ఎదిగిన అర్వింద్‌కు అవకాశం ఇవ్వడం ద్వారా ఉత్తర తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయొచ్చని అధిష్టానం భామిస్తున్నట్లు చర్చ నడుస్తోంది. ఇక గిరిజన సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గోడెం నగేశ్‌కు అవకాశం ఇస్తే సామాజిక సమీకరణలు కలసి వస్తాయని పార్టీ ఆలోచిస్తోంది.

## నిషేధిత భూములపై టోల్‌ఫ్రీ



తెలంగాణలో 22(ఏ) నిషేధిత భూముల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కమిటీ వారానికి ఒకసారి సమావేశమై నిషేధిత భూముల దరఖాస్తులు, ఇతర సమస్యలను సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు. నిషేధిత భూములపై పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను 15 రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాల్లో 22(ఏ) సమస్య ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించిన మంత్రి, మొత్తం 750 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నంబరు 1800 5994788 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

22(ఖ)పై సోమవారం సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్‌రిజిస్ట్రార్లతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉన్నతస్థాయి కమిటీ వారానికోసారి సమావేశమై దరఖాస్తులు, ఇతర సమస్యలపై సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి వివరించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఈ నాలుగు జిల్లాల్లోనే సమస్య ఎక్కువగా ఉందని, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో 511 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

### నిషేధిత భూములపై టోల్‌ఫ్రీ

వీటితోపాటు మిగిలిన జిల్లాల్లో 22(ఏ) దరఖాస్తులన్నింటినీ ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇందుకోసం అవసరమైతే స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలంటూ సూచించినట్లు మంత్రి పొంగులేటి చెప్పారు. నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నంబరు 1800 5994788ను ఏర్పాటు చేశామని, ఎవరైనా దీనికి సమాచారం పంపినా కనీసం 3 రోజుల్లో సమాధానం అందుతుందని, పరిష్కారానికి చర్యలు చేపడతారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేని కేసుల్లో ఎందుకు చేయలేమో? ప్రజలకు స్పష్టమైన కారణం చెప్పాలని అధికారులకు సూచించారు.

రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్లయితే నిబంధనల ప్రకారం తిరిగి వారికి చెల్లించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని భూదాన్ భూములు, వాటికి సంబంధించిన పెండింగ్ సమస్యలు, వివాదాలు, పరిష్కార మార్గాలపై సమగ్ర నివేదిక రూపొందిస్తామని తెలిపారు. యూఎల్‌సీ(అర్బన్ ల్యాండ్ సీలింగ్) జాబితాను సరిచేస్తున్నామని, అసలైన హక్కుదారులకు న్యాయం చేస్తూ మరో రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు.

### సూపర్ ఇంపోజ్ చేసే సమయంలో సమస్యలు

హైదరాబాద్ జిల్లాలో ఒక ఆస్తికి సర్వే శాఖ నుంచి టీఎస్ఎల్ఆర్, సర్వే నంబర్లు ఇవ్వగా, అదే ఆస్తికి జీహెచ్ఎంసీ కూడా ఇచ్చిందని, ఈ రెండింటినీ సూపర్ ఇంపోజ్ చేసే సమయంలో సమస్యలు ఏర్పడ్డాయని, వీటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి శ్రీనివాస రెడ్డి వివరించారు. రంగారెడ్డి జిల్లాలో 12 ఎకరాల భూమి ఉంటే అందులో రెండు ఎకరాలు భూదాన్ భూములు ఉండగా, మొత్తం 12 ఎకరాలను 22(ఖ)లో పెట్టడంతో సమస్య ఉత్పన్నమైనట్లు తెలిపారు. అదేవిధంగా కొన్ని దేవాదాయ, అటవీ భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయని, జియో ట్యాగింగ్ ద్వారా అసలు స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసి మిగిలిన భూములను ఫ్రీహోల్డ్ చేయాలంటూ ఆదేశించినట్లు తెలిపారు. గతంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అప్పట్లో అధికారులు నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలను వదిలేయడంతో అవి నేటికీ నిషేధిత జాబితాలో ఉండిపోయాయన్నారు. అధికారుల చర్యలతో సామాన్యులు కూడా ఇబ్బంది పడినట్లు ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి ప్రజలకు 22(ఖ) విషయంలో క్షమాపణలు చెప్పారు. అయితే అధికారులపై నెపం నెట్టి తమ ప్రభుత్వం ఈ సమస్యను ప్రజలపై వదిలేయడం లేదని, దీనిని పరిష్కరించే బాధ్యత కూడా తానే తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. నిషేధిత భూముల పేరిట అసలైన యజమానులకు ఎటువంటి అన్యాయం జరగదని మంత్రి హామీ ఇచ్చారు. ఓ వైపు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూనే భవిష్యత్తులో ఎటువంటి పొరపాట్లు జరగనివ్వబోమని వెల్లడించారు.

పరిశీలించి నిర్ణయం : సీఎస్-7, సీఎస్-14కు సంబంధించి కొన్ని దశాబ్దాలుగా కోర్టు కేసుల్లో మగ్గుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు కోర్టులో విచారణలు నడుస్తుండగానే మరోవైపు కొన్ని చోట్ల రెగ్యులరైజేషన్ జరిగిందని వీటన్నింటినీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లోని అల్విన్, ఆజ్‌బెస్టాస్ కాలనీల్లోని ప్రైవేటు భూములను విభజించి అక్కడ రిజిస్ట్రేషన్లకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 511 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మిగిలిన జిల్లాల్లో ఉన్న 22(ఖ) దరఖాస్తులన్నింటినీ ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. "హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి ఈ నాలుగు జిల్లాల్లోని ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని 750 మంది దరఖాస్తులు ఇచ్చారు. ప్రైవేటు ఆస్తులకు ఆటంకం కలిగించవద్దనేదే ఈ ప్రభుత్వం ముఖ్య ఆలోచన. 6 వేలకు పైగా కేసులు హైకోర్టులో ఉన్నాయి. న్యాయబద్ధమైన దరఖాస్తులను పరిష్కరిస్తాం. అధికారుల వల్ల ఆన్?లైన్? చేసేటప్పుడు కొన్ని ప్రైవేటు ఆస్తులు నిషేధిత జాబితాలో చేరాయి. అందుకు వారి తరఫున రాష్ట్రప్రజలను క్షమాపణ కోరుతున్నా" -పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

## షాద్‌నగర్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా: జీవో 97, శక్తి పాలసీ రద్దు చేయాలని డిమాండ్




**సి కే న్యూస్ షాద్ నగర్ :ఆగస్టు 17:**పాలిటెక్నిక్ విద్యను కాపాడాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను, 'శక్తి పాలసీ'ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ షాద్‌నగర్ ముఖ్య కూడలిలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యార్థులను 'యంగ్ ఇండియా స్కిల్స్' పేరుతో కేవలం నైపుణ్య కార్మికులుగా, లేబర్‌గా చూడటం సరికాదన్నారు. డిప్లొమా పూర్తి చేసిన తర్వాత ఈ సి ఈ టి ద్వారా ఇంజనీరింగ్‌లో చేరి ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న విద్యార్థుల కలలను ప్రభుత్వ విధానాలు దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆందోళనలో పాల్గొన్న ఓ విద్యార్థి ఆవేదన వ్యక్తం చేస్తూ, "మా అమ్మ నన్ను ఇంజనీర్ అవుతాడని పాలిటెక్నిక్‌కు పంపింది. కేవలం గుంపు మేస్త్రి లేబర్ చేయడానికి కాదు" అని అన్నారు.

షాద్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో సరైన భవనం, సిబ్బంది, వసతులు లేవని శ్రీకాంత్ తెలిపారు. అద్దె భవనాల్లో నడుస్తున్న కళాశాలలకు బదులు శాశ్వత భవనాలు నిర్మించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తక్షణమే జీవో 97ను రద్దు చేయకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ూఖీ× నాయకులు హెచ్చరించారు.

## ఘనంగా కవి సమ్మేళనం: డాక్టర్ కందుల సుధాకర్ సేవారత్న నంది అవార్డు గ్రహీత






**సి కే న్యూస్ ప్రతినిధి :** కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మనభూమి ట్రస్టు మరియు కూసుమంచి రచయితల సంఘం వికాస వేదిక సహకారముతో మెగా కవి సమ్మేళనం నిర్వహించారు, ఇట్టి కార్యక్రమాన్ని తుంబూరి దయాకర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు, ఈ కవి సమ్మేళనంలో సుమారు వందకు పైగా కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వారి వారి ప్రతిభను కనబర్చారు,ఇట్టి కార్యక్రమానికి వికాస వేదిక సాహితీ సంస్థ ముఖ్య అతిది లెనిన్ శ్రీనివాస్ బుక్క సత్యనారాయణ అతిథులుగా పాల్గొన్నారు.. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను రచయితలను, కళాకారులను మనభూమి ట్రస్ట్ చైర్మన్ ఉబ్బేపల్లి అశోక్ మరియు కూసుమంచి రచయితల సంఘం బాధ్యులు డాక్టర్ కందుల సుధాకర్ సేవ రత్న నంది అవార్డు గ్రహీత మరియు డాక్టర్ మందుల వీరభద్రం నందివార్డు గ్రహిత కలిసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుంబురి దయాకర్ రెడ్డి , ముదిగొండ మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి,అశోక్ పాల్గొన్నారు.. ఈ కవి సమ్మేళన నిర్వహణకు సహయ సహకారాలు అందించిన వజ్ర హాస్పిటల్ యాజమాన్యానికి సాయికిరణ్ అగ్రి ఇండస్ట్రీ వారికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు... ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో భవిష్యత్తులో చేయనున్నట్టు వారి పేర్కొన్నారు.. అంతరించిపోతున్న తెలుగు భాషను, కలలను సంరక్షించి ప్రోత్సహించడమే వారి ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## గుడిహత్నూర్ మండలం మచ్చపూర్ గ్రామం లో ఘనంగా నాగుల పంచమి

ప్రత్యేక పూజలు చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు



**సి కే న్యూస్ ప్రతినిధి :** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడిహత్నూర్ మండలం మచ్చపూర్ గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన మూర్తి రాములు గుడి నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయన్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు, ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారిని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి గారిని, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజీద్ ఖాన్ గారిని, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు గారిని శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మచ్చపూర్ సర్పంచ్ ప్రతాప్ గారు, డీసీసీ జనరల్ సెక్రటరీ గౌలి సంజయ్ గారు, డీసీసీ జనరల్ సెక్రటరీ కరుణాకర్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ్ నాథ్ అప్ప,నరేష్, రవి నాయక్, దాన్ లాల్ నాయక్, రాదేశ్యం, గంగన్న, రమేష్, కృష్ణ, అక్తర్ అలీ, రామ్ కృష్ణతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మచ్చపూర్ గ్రామం లో ఘనంగా నాగుల పంచమి

ప్రత్యేక పూజలు చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు



**గుడిహత్నూర్ సి కె . న్యూస్**

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడిహత్నూర్ మండలం మచ్చపూర్ గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన మూర్తి రాములు గుడి నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయన్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు, ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారిని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి గారిని, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజీద్ ఖాన్ గారిని, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు గారిని శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మచ్చపూర్ సర్పంచ్ ప్రతాప్ గారు, డీసీసీ జనరల్ సెక్రటరీ గౌలి సంజయ్ గారు, డీసీసీ జనరల్ సెక్రటరీ కరుణాకర్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ్ నాథ్ అప్ప,నరేష్, రవి నాయక్, దాన్ లాల్ నాయక్, రాదేశ్యం, గంగన్న, రమేష్, కృష్ణ, అక్తర్ అలీ, రామ్ కృష్ణతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ స్థలంపై ఎమ్మెల్యే సానుకూలత




### ప్రజావాణిలో వినతికి స్పందన
### ప్రెస్‌క్లబ్ కలకు కదలిక
### ప్రెస్‌క్లబ్‌కు స్థలం.. తహసీల్దార్‌కు ఆదేశం

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 17 2026:** జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏన్కూరు ప్రెస్‌క్లబ్‌కు సొంత భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి కేటాయించేందుకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సానుకూలంగా స్పందించారు. సోమవారం నిర్వహించిన మండల ప్రజావాణి కార్యక్రమంలో ఏన్కూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. భవన నిర్మాణానికి రెండు కుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి కేటాయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దార్‌ను ఆదేశించారు.

ప్రజావాణి వేదికగా సమర్పించిన వినతిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించడం పట్ల ప్రెస్‌క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రెస్‌క్లబ్‌కు సొంత భవనం ఏర్పాటైతే మండలంలోని జర్నలిస్టులు సమావేశాలు, మీడియా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ఏన్కూరు ప్రెస్‌క్లబ్ చిరకాల ఆకాంక్ష అయిన సొంత భవన నిర్మాణానికి భూమి కేటాయింపు విషయంలో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ప్రెస్‌క్లబ్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ భూమి గుర్తింపు, కేటాయింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి..**ఉట్నూరు మండలంలో జిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఉమ్మడి.అదిలాబాద్ జిల్లా టీఎస్ ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ గారికి జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ స్వాగతం పలికారు వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు



## ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు




**సి కె న్యూస్ ఆగస్టు 17,ఇల్లందు :** ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును పరిశీలించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.

సీసీటీఎన్ఎస్ 2.0, సీఈఐఆర్, నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, 112కు సమాచారం అందిన వెంటనే స్పందించాలని సూచించారు.

రౌడీ, సస్పెక్ట్ షీట్లను నిరంతరం సమీక్షిస్తూ అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని సూచించారు.

ఈ తనిఖీలో ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, సీఐ సురేష్, ఎస్సైలు ఉమా, సారంగపాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృభూమి స్మార్ట్ క్లాస్‌రూమ్స్, బృందావనం గోశాల ప్రారంభం.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,** భద్రాచలం కూనవరం రోడ్డులోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఏర్పాటు చేసిన మాతృభూమి స్మార్ట్ క్లాస్‌రూమ్స్, బృందావనం గోశాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎన్ఆర్ఐలు, పట్టణ ప్రముఖుల సహకారంతో శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని, అందుబాటులోకి వచ్చిన స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా శ్రీ మూర్తి రాములు ఆలయంలో ప్రత్యేక పూజలు



**అదిలాబాద్ సికె న్యూస్ ప్రతినిధి..**

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడిహత్నూర్ మండల కేంద్రంలోని మచ్చాపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మూర్తి రాములు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ప్రార్థించారు.

నాగుల పంచమి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, నాగదేవతకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ రవీందర్ పవర్, జైపాల్ పవర్ ఆధ్వర్యంలో ఎంపీ గోడం నగేష్, జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోతులకుపతి నాయక్ ప్రార్థివ దేహం పై నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతులకుపతి నాయక్ అలియాస్ బోనా హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించిన లకుపతినాయక్ ప్రార్థివ దేహం పై హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డిస్థానిక నాయకులతో కలిసి గులాబీ జెండా కప్పి నివాళులర్పించారు లకుపతినాయక్ మరణం గార కుంట తండా గ్రామానికి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని వారు అన్నారు నివాళు లర్పించిన వారిలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి షాంపూ నాయక్ వెంకట్రామ్ నాయక్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నీలా హేమ్లా నాయక్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ బాలు నాయక్ నరేందర్ నాయక్ రవీందర్ నాయక్ బచ్చులకూరి కోటయ్య స్థానిక నాయకులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలనీ అదనపు కలెక్టర్లు రాజేశ్వర్ ఆర్ఎస్ చిత్రు,అధికారులను ఆదేశించారు.



**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్రవంతి, డిఆర్డిఏ రవీందర్ రాథోడ్, ఏవో వర్ణ,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉయ్యాల ఊగుతున్న ఎమ్మెల్యే



**సికె న్యూస్ ప్రతినిధి..**
నాగుల పంచమి పండుగ సందర్భంగా ఇంద్రవెల్లి మండలం నాగోబా దేవస్థానం ఆలయంలో దర్శనం చేసుకొని.అక్కడ గ్రౌండ్లో ఉల్లాసంగా ఉయ్యాల తన పక్కన ఉన్న పార్టీ కార్యకర్తలతో ఉగుతున్న బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# స్టేట్ తెలంగాణ రక్షణ సేన ం=ూ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ రాథోడ్ బాపురావు గారు

**అదిలాబాద్ జిల్లా సికె న్యూస్ ప్రతినిధి..**
నియోజకవర్గ ం=ూ పార్టీ బలోపేతంపై చర్చ
తెలంగాణ రక్షణ సేన (ం=ూ )పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ను ం=ూ పార్టీ రాష్ట్ర అబ్జర్వర్, బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారు హైదరాబాద్‌లోని ం=ూ పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజల సమస్యలు, పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు.
బోథ్ నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు శ్రీ రాథోడ్ బాపురావు గారు కవితక్క కు వివరించినట్లు పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి ం=ూ పార్టీకి మరింత బలమైన ప్రజా మద్దతు తీసుకురావడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరంపై చర్చించినట్లు తెలిపారు.
బోథ్ నియోజకవర్గ ం=ూ పార్టీకి సంబంధించిన పలు అంశాలను కూడా కవితక్క దృష్టికి తీసుకెళ్లినట్లు శ్రీ రాథోడ్ బాపురావు గారు వెల్లడించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా



చర్చించినట్లు తెలిపారు. అలగే
నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క కు శ్రీ రాథోడ్ బాపురావు గారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ భేటీ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజల్లో పార్టీకి మరింత చేరువయ్యేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు

# నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన,

- సర్పంచ్ స్రవంతి సతీష్
- ఆలయలలో నాగుల పంచమి వేడుకలు







**ఆగస్టు 17 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల కేంద్రంలోని ప్రసిద్ధ గల నాగులమ్మ దేవాలయం వద్ద సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ పాల్గొనారు, సర్పంచ్ మాట్లాడుతూ నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లోని పుట్టల వద్దకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పసుపు, కుంకుమలు సమర్పించి, పాలు పోసి నాగదేవతకు మొక్కులు చెల్లించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. చేగుంట మండల ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తమ కుటుంబాలను చల్లగా నాగులమ్మ వారి కుటుంబాలను కాపాడాలని వారు కోరారు. అనంతరం నాగదేవతకు నైవేద్యాలు సమర్పించి భక్తితో ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి సతీష్, మ్యాకల జయరాములు, రవి, తొడుపునూరి సతీష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ అధికారి అవార్డు గ్రహీత సిఎంఓ రాజు కు,తపస్ ఘన సన్మానం,



**ఆగస్ట్ 17 (సీ కే న్యూస్) చేగుంట :**ఆగస్టు 15న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ జిల్లా కలెక్టర్, మెదక్ ఎమ్మెల్యే చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు మెదక్ జిల్లా విద్యాధికారి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖకు సేవలందించినందుకు గాను , జిల్లా స్థాయిలో గుర్తించి అవార్డు ఇవ్వడం చాలా సంతోషమని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారికి అనుసంధాన కర్తగా ఉండి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర వహించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు,చేగుంట మండల విద్యాధికారి నీరజ, ఏఎస్ఓ నవీన్,తపస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవానంద్, తపస్ చేగుంట మండల అధ్యక్షులు రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధమ వరల్డ్ ఓపెన్ టైక్వాండ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలు




**సి.కే న్యూస్ ఆగస్టు 17 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జి.ఎం.సి బాలయోగి ఇండోర్ స్టేడియం అంతర్జాతీయ ఓపెన్ టైక్వాండో క్రీడలకు వేదికగా మాట్లాడుతూ ఇండియా టైక్వాండో గ్రాండ్ మాస్టర్ 9 డాన్ ఏం.జయంత్ రెడ్డి ఈనెల ఆగస్టు 21, 22 23 వరకు జరగనున్న మొదటి వరల్డ్ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్--2026లో 15కి పైగా దేశాలు,20కి పైగా భారత రాష్ట్రాల నుంచి వెయ్యికి పైగా క్రీడాకారులు పాల్గొననున్నారు. ఆగస్టు21న స్పీడ్ కికింగ్, స్పీడ్ పంచ్ పోటీలు ఉంటాయి. ఆగస్టు 22 మరియు 23న పూమ్సే మరియు క్యోరూగి విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. టైక్వాండో క్రీడా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తుంది. అమికల్ స్పోర్ట్స్ అకాడమీ మరియు జె.ఆర్. ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.నమోదు కోసం టెక్నికల్ డైరెక్టర్ ఉ మేనేజర్ రాజు రాథోడ్‌ను సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు 8099444141 9550301223.
క్రీడాకారులు, కోచ్‌లు, మాస్టర్స్, క్రీడాభిమానులు ఈ అంతర్జాతీయ క్రీడా మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వైజా పూర్ సర్పంచ్ మడవి సీతాబాయి రాగపూర్ సర్పంచ్ సిదాం లక్ష్మణ్ గారూ .



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి..**
ఈరోజు ఆదిలాబాద్ జిల్లా గుడి హత్నూర్ మండలం కు చెందిన వైజాపూర్ గ్రామ సర్పంచ్ మాడావి సీత బాయి గారూ రాగపూర్ సర్పంచ్ సిదాం లక్ష్మణ్ గారూ వారి అనుచరుల తో గ్రామస్తులతో డిసిసి డా నరేష్ జాదవ్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రం లో +చీ= ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ పిఏసి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, ఏఐసీసీ సెక్రటరీ శ్రీ సచిన్ సావంత్ గారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారూ వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా డిసిసి డా నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీ లో చేరుతున్నారని అయన అన్నారు. పార్టీ లో చేరిన నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జిల్లా లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి అని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులుశ్రీ జూపల్లి కృష్ణారావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం చెందుతుంది అని రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేయాలని వచ్చే ఎన్నికలలో కూడా రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాబోతోందని ఆయన అన్నారు. తదనంతరం ఏఐసీసీ సెక్రటరీ సచిన్ శ్రీ సచిన్ సావంత్ గారూ మాట్లాడుతు సంక్షేమం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అంటే సంక్షేమం అని ఆ రోజు భూమి లేని దళితులు గిరిజనులకు భూమి పంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది అని అలాగే కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని బీజేపీ దేశం లో మత రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించి పాలిస్తుందని దేశంలో బిజెపి మతోన్మాద పాలనకు చరమగీతం పాడి 2029 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక శాతం లో ఎంపీ సీట్లు గెలుచుకొని రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి కాబోతున్నారని రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు మరింత సంక్షేమ పాలనాని అందించబోతున్నామని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను రాహుల్ గాంధీ గారి ఆలోచన విధానానికి ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బోత్ నియోజ కావార్గ ఇంచార్జి ఆడే గజేంద్ర గారు, గుడి హత్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు దౌలత్ రావు గారు, డిసిసి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మల్యాల కరుణాకర్ గారు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరాంపురంలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**ఆటపాటలతో సందడి చేసిన బంజారా మహిళలు**




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 17 2026:** ఏన్కూర్ మండలం శ్రీరాంపురం గ్రామంలో తీజ్ ఉత్సవాలను బంజారా సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి జరిగిన వేడుకల్లో బంజారా మహిళలు, యువతులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో సందడి చేశారు.
డోలు, షెహనాయి వాయిద్యాల నడుమ సంప్రదాయ నృత్యాలు చేస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ చెరువు వద్దకు చేరుకుని తీజ్ దేవత విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.
ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది తీజ్ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# కరాటే లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన పాశం.దేవయ్య

**సీకే న్యూస్ ఆగస్టు 17 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**జనగాం జిల్లా,చిల్పూర్ మండలం, నష్కల్ గ్రామానికి చెందిన, కరాటే సీనియర్ మాస్టర్,పాశం.దేవయ్య రైల్వే ఉద్యోగి, ఎస్.బాల మురుగన్ ఎం.సి.ఎ.,అధ్యక్షుడు,వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే ఆల్ బ్లాక్స్ విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు.
మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కల్పించడానికి దానిని ఘనవిజయంగా మార్చడానికి,16 ఆగస్టు 2026న చెన్నైలోని సెయింట్ థామస్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌లో జరిగిన కరాటే ప్రపంచ రికార్డు ప్రదర్శన నిర్వహించారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కాంగ్రెస్ కుట్రను ఖండిస్తూ ఆర్డీఓ కార్యాలయం ముట్టడి



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఖమ్మం ఆర్డీఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహానికి మేనమామగా అండగా నిలిచేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేశారని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు.

"అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తులం బంగారం పేరుతో ప్రజలను మోసం చేసింది. నేడు పేదలు కేసీఆర్ హయాంలో అందించిన చెక్కుల కోసం ఎదురుచూస్తున్నారు. మీరు హామీ ఇచ్చిన తులం బంగారం ఎక్కడ?" అని ప్రశ్నించారు.

కేసీఆర్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తే, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో పువ్వాడ అజయ్ కుమార్ గడపగడపకు వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కిట్‌ను నిలిపివేసినట్లే, ఇప్పుడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కూడా ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.

ప్రజల సంక్షేమ పథకాలను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బచ్చు విజయ్ కుమార్ స్పష్టం చేశారు. పేదల సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిలిపివేసే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పగడాల నాగరాజు, కూరాకుల నాగభూషణం, కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటి, పసుమర్తి రామ్మోహన్, పల్ల రోజలీనా, బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, జ్యోతిరెడ్డి, సకీనా,తదితరులు పాల్గొన్నారు.

# మేకల దొంగలు అరెస్ట్

- **కారులో మేకలను దొంగతనం చేస్తున్న ఇద్దరు, దొంగతనం చేసిన మేకలను కొనుగోలు చేస్తున్న మరో ఇద్దరు అరెస్ట్.**
- **ఐదు మేకలు, ఒక కారు, మూడు సెల్‌ఫోన్లు, రూ.2,000 నగదు స్వాధీనం.**
- **గంటల వ్యవధిలో కేసును ఛేదించిన ఆదిలాబాద్ టూ టౌన్ పోలీసులు.**
- **కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని అభినందించిన టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు.**



**ఆదిలాబాద్ జిల్లా, సి కె న్యూస్ ప్రతినిధి**

నిందితుల వివరాలు:

-1: మహమ్మద్ పర్వేజ్ (23) s/o మహమ్మద్ అన్సార్, సిర్సన్న గ్రామం, బేలా మండలం, ప్రస్తుతం ఖానాపూర్, ఆదిలాబాద్.

ూ-2: షేక్ ఐజాన్ (22) s/o షేక్ ఫెరోజ్, వడ్డర్ కాలనీ, ఆదిలాబాద్.

-3: మహమ్మద్ ఫిర్దోస్ (40) s/o మహమ్మద్ ఖలీఖ్, సిర్సన్న గ్రామం, బేలా మండలం.

-4: ఆసిఫ్ ఖాన్ (30) s/o హరీఫ్ ఖాన్, సిర్సన్న గ్రామం, బేలా మండలం.

ఆదిలాబాద్ పట్టణంలోని జై జవాన్ నగర్‌లో మేకల చోరీకి పాల్పడిన నిందితులను ఆదిలాబాద్ టూ టౌన్ పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశారు. దొంగతనానికి పాల్పడిన ఇద్దరితో పాటు దొంగిలించిన మేకలను కొనుగోలు చేస్తున్న మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో జై జవాన్ నగర్‌కు చెందిన కోహినూర్ బేగం తన మేకలు కనిపించడం లేదని డయల్ 100 ద్వారా ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు ఆదేశాల మేరకు ఎస్సైలు అఖిల్, ప్రణయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలను పరిశీలించడంతో పాటు అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో కారులో వచ్చి మేకలను దొంగతనం చేస్తున్న వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో సిరిసన్న గ్రామానికి చెందిన మహమ్మద్ పర్వేజ్, షేక్ ఐజాన్ మేకలను దొంగతనం చేసి, వాటిని హసిఫ్ ఖాన్, ఎం.డి. ఫిర్దోస్ అనే వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక కారు, ఐదు దొంగతనం చేసిన మేకలు, మూడు సెల్‌ఫోన్లు, రూ.2,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.

కేసును చాకచక్యంగా దర్యాప్తు చేసి గంటల వ్యవధిలోనే ఛేదించిన ఎస్సైలు అఖిల్, ప్రణయ్, పోలీసు సిబ్బంది విఠల్, శ్రీకాంత్, క్రాంతిలను టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజలు తమ పశువులు, మేకల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- **పాత్రికేయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**
- **మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**



**సి కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 17:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేయడం సరికాదని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు.

సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు.

కేబుల్, ఐపీ న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్ ఇవ్వాలి

రాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. అదేవిధంగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారిత న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

కేబుల్ ఛానళ్లకు జిల్లాస్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

**జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు**

అక్రెడిటేషన్ కార్డులు మంజూరవుతున్నప్పటికీ జర్నలిస్టులకు హెల్త్ కార్డుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫెడరేషన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు**

సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం చట్టపరమైన మార్గాలను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా ఈ పథకంలో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రత్యేకంగా సహాయం, సంక్షేమ చర్యలు అందించాలని కోరారు.

ప్రకటనల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

చిన్న, మధ్యతరహా పత్రికలకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రకటనల బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్‌లో చేర్చి వాటి మనుగడకు సహకరించాలని కోరారు.

**రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్**

సీనియర్, రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని ఫెడరేషన్ కోరింది. జర్నలిస్టుల పిల్లలు ఎంతవరకు చదువుకున్నా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది.

అలాగే జర్నలిస్టులందరికీ ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం అందించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు.

మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎస్.రవికుమార్ తదితరులు ఉన్నారు.

# నిషేధిత భూముల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ

- **15 రోజుల్లోగా నిషేధిత భూములపై దరఖాస్తుల పరిష్కారం**
- **నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నెంబర్ 1800 5994788**
- **ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రైవేటు ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం**



**సి కె న్యూస్ ప్రతినిధి** రాష్ట్రంలో 22ఎ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రకటించారు. 22 ఎపై సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్‌రిజిస్ట్రార్లతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఈకమిటీ వారానికోసారి సమావేశమై దరఖాస్తులు ఇతర సమస్యలపై సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు.

రాష్ట్రంలో ప్రధానంగా ఈ నాలుగు జిల్లాల్లోనే సమస్య ఎక్కువగా ఉందని, మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలో 511 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటితోపాటు మిగిలిన జిల్లాల్లో 22/ఎ దరఖాస్తులన్నింటినీ ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని ఆదేశించామన్నారు. దీనికోసం అవసరమైతే స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలంటూ సూచించామని చెప్పారు.

నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నెంబర్ 1800 5994788 ను ఏర్పాటు చేశామని ఎవరు దీనికి సమాచారం పంపినా కనీసం 3 రోజుల్లో సమాధానం అందుతుందని, పరిష్కారానికి చర్యలు చేపడతారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేని కేసుల్లో ఎందుకు చేయలేమో ప్రజలకు స్పష్టమైన కారణం చెప్పాలి. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్లయితే నిబంధనల ప్రకారం తిరిగి చెల్లించాలని ఆదేశించామన్నారు.

రాష్ట్రంలోని భూదాన్ భూములు వాటికి సంబంధించిన పెండింగ్ సమస్యలు, వివాదాలు, పరిష్కార మార్గాలపై సమగ్ర నివేదిక రూపొందిస్తామన్నారు. యుఎల్‌సి జాబితాను సరిచేస్తున్నామని , అసలైన హక్కుదారులకు న్యాయం చేస్తూ మరో రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి పొంగులేటి గారు తెలిపారు.

హైదరాబాద్ జిల్లాలో ఒక ఆస్తికి సర్వేశాఖ నుంచి టి ఎస్ ఎల్ ఆర్, సర్వే నెంబర్లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జిహెచ్‌ఎంసీ కూడా ఇవ్వడం జరిగింది. ఈ రెండింటినీ సూపర్ ఇంపోజ్ చేసే సమయంలో సమస్యలు ఏర్పడ్డాయి వీటిని కూడా పరిష్కరిస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లాలో 12 ఎకరాలు ఉంటే అందులో రెండు ఎకరాలు భూధాన్ భూములుగా పేర్కొంటూ మొత్తం 12 ఎకరాలను 22ఎలో పెట్టడం జరిగింది. ఇలాగే కొన్ని దేవాదాయ, అటవీ భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయని జియో ట్యాగింగ్ ద్వారా అసలు స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసి మిగిలిన భూములను ఫ్రీహోల్డ్ చేయాలంటూ ఆదేశించామన్నారు.

గతంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అప్పట్లో అధికారులు నిషేధిత భూముల జాబితానుంచి తొలగించిన భూముల వివరాలను వదిలేయడంతో అవి నేటికీ కొనసాగుతూ నిషేధిత జాబితాలో ఉండిపోయినందున అధికారుల చర్యలతో సామాన్యులు కూడా ఇబ్బంది పడ్డారని తెలిపారు. అయితే అధికారులపై నెపం నెట్టి తమ ప్రభుత్వం ఈ సమస్యను ప్రజలపై వదిలేయదని దీనిని పరిష్కరించే బాధ్యత కూడా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

నిషేధిత భూముల పేరిట అసలైన యజమానులకు ఎటువంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. ఓ వైపు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూనే భవిష్యత్తులో ఎటువంటి పొరపాట్లు జరగనివ్వబోమని వెల్లడించారు.

సిఎస్-7, సిఎస్ -14కు సంబంధించి కొన్ని దశాబ్దాలుగా కోర్టు కేసుల్లో మగ్గుతున్నాయి. ఒకవైపు కోర్టులో హియరింగ్స్ నడుస్తుండగానే మరోవైపు కొన్ని చోట్ల రెగ్యులరైజేషన్ జరిగింది. ఇవన్నింటినీ కూడా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లోని ఆల్విన్, ఆజ్‌బెస్టాస్ కాలనీల్లోని ప్రైవేటు భూములను విభజించి అక్కడ రిజిస్ట్రేషన్లకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించామన్నారు.

# స్కాలర్షిప్స్ విద్యార్థులకు ఇస్తున్న దానం కాదు.

- **ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాలను ముట్టడించిన పి డి యస్ యూ నాయకులు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తుంది.**
- **కాంపాటి పృథ్వీ పి డి యస్ యు రాష్ట్ర అధ్యక్షులు.**




**సి కె న్యూస్ ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా నేటికీ ప్రజా పాలన అంటూ ఉదరగొట్టడమే తప్ప విద్యార్థులకు ఇచ్చే రియంబర్స్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాల ముందు విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమాన్ని పోలీసులు విచ్ఛిన్నం చేసి నిరసన చేపట్టిన విద్యార్థి సంఘ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. మంత్రుల క్యాంపు కార్యాలయం ముందు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. విద్యార్థులు మా స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ మాకు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. స్కాలర్షిప్స్ ఉద్యమానికి నాయకత్వం వహించిన పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. లక్ష్మణ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ తో పాటు మరి కొంతమంది విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్కాలర్షిప్స్ అంటే పాలక ప్రభుత్వాలు కేవలం ఒక సంక్షేమ పథకంలా చూస్తూ నిర్లక్ష్యం చేస్తున్నరు తప్ప అదొక సామాజిక సమస్యగా, సామాజిక బాధ్యతగా చూడడం లేదని అన్నారు. పాలక ప్రభుత్వాలు రేయంబర్స్మెంట్ విషయంలో ఆలస్యం చేయడం కారణంగా విద్యార్థులు పరీక్ష ఫీజులు, పుస్తకాల ఫీజులు,ప్రయాణ కర్చులు,హాస్టల్ ఫీజులు, ల్యాబ్ ఇతర సౌకర్యాల ఖర్చులు కట్టలేని పరిస్థితి ఏర్పడే ఒత్తిడి గురై ఇంజనీరింగ్,మెడికల్, ఫార్మసీ,డిగ్రీ,ఇంటర్ విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతూ పై చదువులకు వెళ్లలేక పోతున్నారని అన్నారు. విద్యార్థుల ఖాతాల్లోకి స్కాలర్షిప్స్ వేయడంలో ఆలస్యం కారణంగా పేద విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా ప్రభుత్వ విధానం ఉందని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కమిటీల పేరుతోనే కాలయాపన చేయడం మూలంగా విద్యాసంస్థలు రోడ్డెక్కి బందులు పాటించినా, విద్యార్థులు మంత్రుల ఇండ్లు ముట్టడించిన ప్రభుత్వాలు తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి కోర్టులు సైతం చొరవ చేసుకొని విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వాల్సిందే అని ఆదేశాలు జారీ చేసిన ఏమాత్రం సోయి లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేఖాతరు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థులకు ఆర్థిక సహకారంగా ఉన్న రియంబర్స్మెంట్ ను కొనసాగిస్తూ పెండింగ్ లో ఉన్న 10వేల కోట్లను తక్షణమే విద్యార్థులకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం, పి డి యస్ యూ ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ల నాయకులు సురేష్, హరిచంద్ర ప్రసాద్, రఘు, రామ్ చరణ్, మురళి నాయకులు మనోజ్, సుశాంత్, గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపురం గ్రామంలోని బూత్--59 ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం--114, చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ పోలింగ్ బూత్ నంబర్ 59కు సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితా విడుదలైంది. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.
జాబితా ప్రకారం బూత్ నంబర్ 59 పరిధిలో మొత్తం 478 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 234 మంది పురుషులు, 244 మంది మహిళలు ఉన్నారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఓటరు ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా ఓటరు జాబితాలో తమ వివరాలను ముందుగానే పరిశీలించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ ఫీల్డ్ ఆఫీసర్ నక్క భాస్కరరావు, ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం స్వాతి, అంగన్‌వాడీ టీచర్ నాగ సీతారత్నం, బెల్లంకొండ కృష్ణ, మడిపల్లి సైదులు, కొమ్ము కోటయ్య, చాపలమడుగు నరేష్, గోదా వెంకన్న, పంచాయతీ సిబ్బంది చాపలమడుగు సైదులు, ఐతం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆవులూరి ప్రతాప్ రెడ్డి గారికి ఘన నివాళి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సీనియరు నాయకులు అవులూరి ప్రతాప్ రెడ్డి గారి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి మరియు ఉపాధ్యక్షులు చాట్ల రాజశేఖర్ కిసాన్ సెల్లు అధ్యక్షులు మద్దిని లక్ష్మయ్య మరియు మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. బాషా తదితరులు పాల్గొని ప్రతాపరెడ్డి గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించినారు.

## గోనె సంచుల డబ్బులు వెంటనే విడుదల చేయాలి

- ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన చింతకాని బీఆర్ఎస్ రైతు సంఘం నాయకులు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: మండలంలోని మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం గోనె సంచులు సమకూర్చాల్సి ఉండగా, సంచుల కొరత కారణంగా రైతులే వాటిని ప్రవేట్ వ్యక్తులు వద్ద 25 రూపాయలకు కొనుగోలు చేశారని చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతులు కొనుగోలు చేసిన గోనె సంచుల ఖర్చును తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రైతులు సంచులను కొనుగోలు చేశారని తెలిపారు.
మొక్కజొన్న కొనుగోళ్లకు సంబంధించి జూన్‌లో కాటాలు పూర్తయినప్పటికీ, రెండు నెలలు గడుస్తున్నా గోనె సంచుల కోసం రైతులు ఖర్చు చేసిన మొత్తాన్ని వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. రైతులు కొనుగోలు చేసిన గోనె సంచులకు సంబంధించిన డబ్బులను ఇకనైనా ఆలస్యం చేయకుండా వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని వారు కోరారు.
మొక్కజొన్న కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన గోనె సంచులను ముందుగానే అందుబాటులో ఉంచాల్సి ఉన్నప్పటికీ, సంచుల కొరత కారణంగా రైతులపై అదనపు ఆర్థిక భారం పడిందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గోనె సంచుల ఖర్చును వెంటనే చెల్లించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌జిల్లా నాయకులు మంకెన రమేష్,బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, పొనుగోటి రత్నాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామినేని అప్పారావు, వంకాయలపాటి సత్యనారాయణ, సర్పంచి చేపల మడుగు వీరబాబు, పరిశుద్ధ రావు, గడ్డం శ్రీను బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జావిద్, చలమయ్య, షబ్బీర్, చంద్రయ్య తదితరులు పాల్గొని, .అనంతరం ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు

# బాధితుల పక్షాన పోలీసు వ్యవస్థ ఉండాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలి
- పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా 33 ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి** ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా మొత్తం 33 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధితుల సమస్యలపై సత్వరమే దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని, ప్రజలకు న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉన్నా 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఎగరలే.. కోమట్లగూడెం రైతు వేదికలో ఎగరని జెండాలు

**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా జాతీయ జెండాలు ఎగురవేయగా ఒక్క చోట ఎగురవేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.**




**మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ (పతినిధి: దుర్గం మురళి ఆగష్టు 17:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా జాతీయ జెండాలు ఎగురవేయగా ఒక్క చోట ఎగురవేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం రైతు వేదికల్లో జెండా ఎగురవేయలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరవేయాలని సందేశం చేసినప్పటికీ గంగారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం జాతీయ జెండాకు అవమానపరిచారు. రైతు వేదికల ముందు ఆవిష్కరించాల్సిన ఆ శాఖ అధికారులే జెండాను పట్టించుకోలేదు. ఇదేంటని ఏ.ఓ ను వివరణ కోరగా.. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేయాలని గత రెండు రోజుల క్రితమే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏఈవోలు అత్యుత్సాహంతో ఎగరవేయలేదని వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో గ్రామస్తులు అధికారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లపై కాంగ్రెస్ కుట్ర.. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు బ్రేక్ ఎందుకు?"



- కల్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్‌పై స్టే ఎత్తివేయాలి
- పేదింటి ఆడబిడ్డల జీవితాలతో చెలగాటం వద్దు.. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి
- ఎన్నికల హామీలో లక్ష రూపాయలు, తులం బంగారం అన్న కాంగ్రెస్.. కనీసం గత ప్రభుత్వ పథకాన్నీ కొనసాగించలేకపోతోంది
- చింతకాని తహసీల్దార్‌కు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని, ఆగస్టు 17: పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ హైకోర్టు విధించిన స్టేను వెంటనే ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చింతకాని మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.
కేసీఆర్ ప్రభుత్వంలో పదేళ్ల పాటు నిరంతరంగా అమలులి
బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సుదీర్ఘంగా కొనసాగాయని, ఎలాంటి న్యాయపరమైన ఆటంకాలు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందించామని పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన ఈ పథకాలు పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహానికి ఆర్థిక అండగా నిలిచాయని అన్నారు. ప్రస్తుతం హైకోర్టు స్టే కారణంగా పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.
తులం బంగారం దేవుడెరుగు.. కేసీఆర్ ఇచ్చిన కల్యాణ లక్ష్మి చెక్కులూ ఇవ్వడం లేదు!లి
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆడబిడ్డ పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ తులం బంగారం సంగతి దేవుడెరుగు.. గత కేసీఆర్ ప్రభుత్వం అందించిన కల్యాణ లక్ష్మి ఆర్థిక సాయాన్ని కూడా సకాలంలో అందించకుండా పేద కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. పథకాన్ని నిలిపివేసేలా న్యాయపరమైన చిక్కులు ఏర్పడటానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆరోపించారు. కోర్టులో కేసులు, స్టే పేరుతో పేదింటి ఆడబిడ్డలకు అందాల్సిన ఆర్థిక సహాయాన్ని ఆలస్యం చేయడం అన్యాయమన్నారు.
ఎన్నికల హామీలను అమలు చేయడంతో పాటు, ఇప్పటికే అమలులో ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే స్టేకు కారణమని ఆరోపణలి
కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాల విషయంలో తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తమకు అనుకూలమైన వ్యక్తులు, అనుచరులతో పిటిషన్లు వేయించి పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని వారు విమర్శించారు. అయితే పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తి కాంగ్రెస్ అనుచరుడని నిర్ధారించే ఆధారం తమ వద్ద లేదని, ఇది బీఆర్ఎస్ నాయకులు చేసిన రాజకీయ ఆరోపణ మాత్రమేనని స్పష్టం చేశారు.
హైకోర్టు పథకాల అమలుకు సంబంధించిన ఎనిమిది జీవోలపై మధ్యంతర స్టే విధించి, తదుపరి విచారణ వరకు లబ్ధిదారులకు చెల్లింపులు చేయవద్దని ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు కోరారు.
రివ్యూ పిటిషన్ దాఖలు చేసి పేదలకు న్యాయం చేయాలిలి
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రాజకీయాలకు అతీతంగా పేద కుటుంబాల సంక్షేమానికి సంబంధించినవని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. హైకోర్టు స్టే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయ నిపుణులతో సంప్రదించి రివ్యూ/తగిన న్యాయపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.
ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు నష్టం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పథకాలపై ఉన్న న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి మళ్లీ యథావిధిగా చెక్కుల పంపిణీ కొనసాగించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మంకెన రమేష్, బొడ్డు వెంకట రామారావు, గురజాల హనుమంతరావు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, పొనుగోటి రత్నాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామినేని అప్పారావు, వంకాయలపాటి సత్యనారాయణ, సర్పంచి చేపల మడుగు వీరబాబు, పరిశుద్ధ రావు, గడ్డం శ్రీను బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జావిద్, చలమయ్య, షబ్బీర్, చంద్రయ్య తదితరులు పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు

## కస్తూరిబా ఇంటర్ నూతన జూనియర్ కళాశాలను ప్రారంభించిన,

- మంత్రి వివేక, ఎంపీ రఘునందన్ రావు
- విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నంత స్థాయికి ఎదుగుతారు,
- చదువుతో పాటు క్రీడా రంగం ప్రయోజనం



**ఆగస్ట్ 17 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల్ రెడ్డిపల్లి లోని ప్రభుత్వ కస్తూరిబా నూతన జూనియర్ ఇంటర్ కళాశాలను, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిసి ప్రారంభించారు, వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టంతో చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ ప్రపంచంలో పోటీ పడాలని, రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి డ్రాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు నూతన విద్యా బోధన చేసి, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. సోమవారం చేగుంట మండలం రెడ్డి పల్లి గ్రామంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాలను జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంపీ రఘనందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దుబ్బక కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు తో,కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, ప్రపంచంలో మానవుడు తలుచుకుంటే సాధ్యం కాంతి ఏమీ లేదని అన్నారు. గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని, ప్రతి ఒక్కరికి సంస్కారం, ధ్యానం ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి రాజు, మండల పత్రిక అధికారి హేమ భార్గవి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ భవాని రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో భవయ్య, తాసిల్దార్ బాల లక్ష్మి, ఎంపీడీవో చిన్నారెడ్డి, వివిధ మండల శాఖ అధికారులు,వివిధ పార్టీ ల మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలని యధావిధిగా కొనసాగించాలి



- పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం విడుదల చేయాలి
- షాద్‌నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో
- షాద్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 17:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఆర్డీవో ఆఫీస్ ముందు పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలుస్తున్న కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని, హైకోర్టులో ఉన్న స్టే వెంటనే ఎత్తివేయాలని, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలు లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచాయని అన్నారు. ఇలాంటి పథకాలను నిలిపివేయడం పేద ఆడబిడ్డలకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం సకాలంలో కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదో, పేదల ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశంపై ప్రభుత్వం ఎందుకు సమర్థవంతంగా వాదించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ పథకాలను నిలిపివేయాలని చూడటం సరికాదన్నారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని అమలు చేయకపోగా ఉన్న కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కూడా నిలిపివేయాలని చూడటం పేద ప్రజలను మోసం చేయడమేనని రవీందర్ యాదవ్ విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్హుడికి వెంటనే ఆర్థిక సహాయం విడుదల చేయాలని, తులం బంగారం హామీని ఎప్పుడు అమలు చేస్తారో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పేద ఆడబిడ్డల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాన్నైనా బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, నరేందర్, మాజీ మహిళా శిశు సంక్షేమ ప్రాంతీయ సమన్వయకర్త రాజ్యలక్ష్మి, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

- ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడికి నీడ
- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- కొత్తూర్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన
- మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి
- ఇంటి ఆడపడుచుకు సారే అందజేసిన జాండగూడెం సుదర్శన్ గౌడ్



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 17 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జగన్,మాజీ షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోవింద నాయక్,కడెంపల్లి బాబు, పాశం కృష్ణ,తుప్పర బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రం బంజారా భవన్లో ఘనంగా తీజ్ ఉత్సవాల ముగింపు వేడుకలు

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్ ఎల్ ఏ,మాలోత్ రామదాస్ నాయక్ మరియు టీ జి బి ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్



**సికె న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా కేంద్రం బంజారా భవన్లో ఆదివారం నాడు తీజ్ ఉత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ మరియు టీ జి బి ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గోర్ బంజారా జాతీ అంతా యైకమత్యంగా ఉంటు మన్న సమాజాని అభివృద్ధి పదం లో ముందుకు తీసుకు వేళలని కోరారు . రాష్ట్రం లో మూడోవా అతీ పెద్ద జనాభా గల జాతీ గోర్ బంజారా (లంబాడీ) జాతీ అన్ని అలాంటి జాతికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ప్రజా నాయకుడు అయినా మన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కి గోర్ బంజారా సమాజం తరుపున విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు . ఈ కారియక్రమమ్ములో అనేక మంది నాయకులు మరియు జిల్లా నలుమూలలనుడి తరిలి వచ్చిన జాతి ప్రజలు సంబరాలలో పాల్గొన్నారు .

# గరుడ పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్నగర్ ఎమ్మెల్యే

**శ్రీ మహావిష్ణువుకు పరమ భక్తుడైన గరుత్మంతుడు**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పూజలు**



**షాద్నగర్ నియోజకవర్గం సి.కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 17** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూఖ్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో గరుడ పంచమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గరుడ పంచమి హిందూ సంప్రదాయంలో విశిష్టమైన పర్వదినమని అన్నారు. శ్రీ మహావిష్ణువుకు పరమ భక్తుడైన గరుత్మంతుడిని పూజించే ఈ రోజున భక్తులు స్వామివారిని, గరుడ దేవుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారని తెలిపారు. గరుడ పంచమి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం ఆలయ అర్చకులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కేకే కృష్ణ, సాయి ఈశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, కుమార్ గౌడ్, రాంభూపాల్, జాంగారి రవి, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, మాజీ కౌన్సిలర్ ప్రతాపరెడ్డి, కానుగు అనంతయ్య, పలభట్ల బాలరాజ్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి, లింగారెడ్డిగూడ ఉపసర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు యధావిధిగా కొనసాగించాలి :

# బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి




**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**

ఈరోజు వాజేడు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాలు రద్దు చేయకూడదు యధావిధిగా కొనసాగించాలి అని ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల ఆత్మ గౌరవానికి ఆర్థిక భరోసా కి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రవేశపెట్టారు. 2014 నుంచి ఈ పథకం కింద సుమారు 13 వేల కోట్ల రూపాయలు పేదింటి ఆడపిల్లల పెళ్లి ఖర్చు నిమిత్తం టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసింది.

కానీ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ 100116/ రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి తెలంగాణలోని ప్రతి పేద ఆడపడుచుకి మోసం చేసింది.ఇప్పటివరకూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వకపోగ ఇప్పుడు హైకోర్టు తీర్పుని సాకుగా చూపిస్తూ హైకోర్ట్ తీర్పుకు కౌంటర్ దాఖలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తూ ఈ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను శాశ్వతంగా నిలిపివేయాలని చూస్తుందని ఆయన ఆరోపించారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను రద్దు చేయాలని ఆలోచన విరమించుకోకపోతే తెలంగాణ రాష్ట్ర పేదవారి తరఫున పేద ఆడబిడ్డల తరఫున టిఆర్ఎస్ ప్రభుత్వం దశలవారీగా ఆందోళన చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఉద్యమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుంది అని కూడా వెలుమల్ల రామకృష్ణారెడ్డి మీడియాకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ బోధిబోయిన బుచ్చయ్య, మండల ఉపాధ్యక్షుడు కొత్తగట్టు సాంబ మూర్తి, మండల యూత్ కార్యదర్శి మిడిగ తిరుపతి, బుల్లె ఆదినారాయణ, మాజీ ఉప సర్పంచ్ కావిరి సతీష్, మండల కో ఆప్షన్ షేక్ నిజాముద్దీన్, పేరూరు మాజీ ఉపసర్పంచ్ తోట నరసింహులు, ఎస్సీ సెల్ నాయకులు చిన్నం సాంబశివరావు, బుల్లె శేషు, పెనుమల్ల వెంకటరెడ్డి, శిరుమూర్తి శ్రీనివాస్, గౌరబోయిన శ్రీకాంత్, సింగం ప్రశాంత్, గార నవీన్, గార ప్రశాంత్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా

# దామల్ల రామ నియామకం

**సికె న్యూస్ ప్రతినిధి**




ఖమ్మం ప్రాంతానికి చెందిన దామల్ల రామ ను బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ సూచన మేరకు నియమించినట్లుగా బీజేపీ ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్ తెలిపారు . బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్ మాట్లాడుతూ దామల్ల రమ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చురుకైన నాయకురాలు , పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో పనిచేసే క్రమశిక్షణ గల కార్యకర్తగా కొనసాగుతున్నారని కొనియాడారు . అదేవిధంగా పార్టీని బలోపేతం చేయడంలో తన కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు . ఈ సందర్భంగా దామల్ల రామ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన బీజేపీ కర్ణాటక -- తమిళనాడు రాష్ట్రాల జాతీయ సహ ఇన్చార్జి , మాజీ ఎమ్మెల్సీ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డికి , బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపరాజు రాంచందర్ రావు కు , బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు కు మరియు జిల్లా నాయకత్వానికి , పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు . ఎస్సీ సామాజిక వర్గ హక్కులు , సంక్షేమం కోసం కృషి చేస్తూ... పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామం వరకు తీసుకెళ్లి బీజేపీకి మరింత బలం చేకూర్చేందుకు నిరంతరం పనిచేస్తానని అన్నారు .

# నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు..!!

**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి..**గుడిహత్నూర్ మండలంలోని దామన్‌గూడ గ్రామంలో కొలువై ఉన్న నాగోబా ఆలయాన్ని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ఈ రోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాగోబా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నాగోబా స్వామివారిని ప్రార్థించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 2026లో ముసాయిదా ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలి.!.

- "109-ములుగు నియోజకవర్గంలో 2,09,128 మంది ఓటర్లు."
- "సెప్టెంబర్ 16 వరకు దావాలు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం."
- "ఫారం-6, 7, 8 ద్వారా దరఖాస్తులకు అవకాశం."
- "బీఎల్ఓలతో పాటు ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు సమర్పించవచ్చు."
- "ప్రతి ఓటరూ జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలి.!"






**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్."** ములుగు నియోజకవర్గ పరిధిలోని 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ముసాయిదా జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం 2,09,128 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. వీరిలో 1,01,964 మంది పురుష ఓటర్లు, 1,07,143 మంది మహిళా ఓటర్లు, 21 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, వయస్సు, లింగం, చిరునామా తదితర వివరాలను ప్రతి ఓటరూ తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగినప్పటికీ జాబితాలో పేరు నమోదు కాకపోయినా, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లో తప్పులు, మార్పులు లేదా ఇతర లోపాలు ఉన్నా నిర్ణీత గడువులోగా దావాలు, అభ్యంతరాలు సమర్పించాలని కోరారు.

కొత్తగా ఓటరుగా పేరు నమోదు చేసుకునే అర్హత కలిగిన పౌరులు ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితాలో నమోదైన పేరుపై అభ్యంతరం వ్యక్తం చేయడానికి లేదా అనర్హుల పేర్లను తొలగించేందుకు ఫారం--7 ఉపయోగించుకోవాలని సూచించారు. ఓటరు పేరు, చిరునామా తదితర వివరాల్లో సవరణలు చేసుకోవడానికి, అలాగే నివాసం మారిన సందర్భంలో నమోదు మార్పు కోసం ఫారం--8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఓటర్లు తమ దావాలు, అభ్యంతరాలను తమ పరిధిలోని లిబూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)లికు నేరుగా సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఈసీఐనెట్ యాప్, ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందన్నారు.

ఆఫ్‌లైన్ విధానంలో దావాలు, అభ్యంతరాలను ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, 109--ములుగు నియోజకవర్గ పరిధిలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో సమర్పించవచ్చని కలెక్టర్ వివరించారు. దావాలు, అభ్యంతరాల స్వీకరణకు సెప్టెంబర్ 16వ తేదీ వరకు అవకాశం ఉన్నందున అర్హత కలిగిన పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, ఓటర్ల వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక సమగ్ర సవరణ--2026 ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా ఓటర్ల జాబితాలో పేరు సరిగ్గా నమోదై ఉండటం అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి తమ వివరాలను నిర్ధారించుకోవాలని కోరారు.

సెప్టెంబర్ 16లోగా ఫారం--6, ఫారం--7 లేదా ఫారం--8 ద్వారా అవసరమైన దావాలు, అభ్యంతరాలు సమర్పించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు విజ్ఞప్తి చేశారు.

## రాముడి మంచి చూపడానికే
# రావణ పాత్ర తీసుకున్నా..



కన్నడ స్టార్ యశ్ ప్రస్తుతం 'టాక్సిక్', 'రామాయణ' చిత్రాలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'రామాయణ' గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రావణుడి పాత్రకి ఎందుకు ఓకే చెప్పారో వెల్లడించగా.. ఆ సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. "రాముడి మంచితనాన్ని, సుగుణాలను చూపించాలంటే రావణుడి పాత్రలో బాగా నటించాలి. నేను విలన్ పాత్రలకు న్యాయం చేయగలను. మంచి పాత్రలు చేసినా నా వంతు ప్రయత్నం తప్పకుండా చేస్తాను. 'రామాయణ' కోసం మేమంతా ఇగోని పక్కన పెట్టాం. బెస్ట్ టీంతో కలిసి పనిచేస్తున్నాం. రామాయణం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసే ఉంటుంది. నేను చిన్నప్పుడు మా తాత చెబితే ఒకలాగా ఊహించుకునేవాడిని. టీవీలో, సినిమాల్లో చూసిన తర్వాత ఆ ఊహ మారింది. అందరికీ తెలిసిన కథే అయినప్పటికీ దాన్ని కొత్తగా చూపించగలగాలి. అలా అని మతపరమైన భావాలను దెబ్బతీయకూడదు. ఇది చాలా కష్టమైన పని. నా స్నేహితుడు నమిత్ మల్హోత్రా ఈ సినిమా కోసం బాగా రిస్క్ తీసుకుంటున్నారు. ప్రేక్షకులు దీన్ని ఆదరిస్తారని నమ్ముతున్నా" అని యశ్ పేర్కొన్నారు. నితీశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రను సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడి పాత్ర పోషిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇటీవల ట్రైలర్‌ని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, యశ్ మరో సినిమా 'టాక్సిక్.. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. గీతూ మోహన్ దాస్ తెరకెక్కించిన ఈ మూవీలో కియారా అద్వాణీ, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## ఫొటో స్టార్!



ఐశ్వర్య మీనన్



## జార్జ్.. క్రిష్‌గా శర్వా?

దర్శకుడు శ్రీను వైట్ల –హీరో శర్వానంద్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా 'జార్జ్ క్రిష్'. తాజాగా ఈ మూవీలో శర్వానంద్ నటించే పాత్రలపై క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. శర్వానంద్ రెండు వేర్వేరు పాత్రల్లో కనిపిస్తారట. పీరియాడిక్ నేపథ్యంలో వచ్చే పాత్రతోపాటు, లైవ్‌లో సాగే రెగ్యులర్ హీరో పాత్రలో కూడా శర్వానంద్ కనిపించనున్నారని టాక్. మొత్తానికి ఈ సినిమాకు సంబంధించి శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపించబోతున్నాడు. ఇక భాగ్యశ్రీ బోర్సేను హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. కాగా ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ అనంతరం జరగబోయే రెండో షెడ్యూల్‌లో హీరో హీరోయిన్లపై లవ్ సీన్స్‌ను షూట్ చేస్తారని తెలుస్తోంది. సినిమాను సంక్రాంతి బరిలో దించాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' ఏవరేజ్‌గా నిలిచింది. దీంతో, ఎలాగైనా మళ్ళీ టాలీవుడ్‌లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల తెగ కష్ట పడుతున్నాడట. అనిల్ సుంకర ఈ సినిమాను నిర్మించనున్నాడు.

## స్పెషల్ సాంగ్ మేకోవర్..

మెగాస్టార్ చిరంజీవి –బాబీ కొల్లి కాంబినేషన్‌లో సినిమా రాబోతుంది. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కనున్న సినిమా అప్‌డేట్ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ యాక్షన్ షెడ్యూల్ శరవేగంగా కొనసాగుతోంది. రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో భారీ ఫైటర్లతో యాక్షన్ సీన్స్‌ను తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. అయితే, వచ్చేవారం నుంచి సినిమాలోని స్పెషల్ సాంగ్‌ను షూట్ చేస్తారట. ఈ సాంగ్‌లో చిరంజీవి స్టైలిష్ లుక్‌లో కనిపిస్తారని, ఈ లుక్‌ను లాక్ చేశారని, కచ్చితంగా ఈ సాంగ్‌తో మెగా ఫ్యాన్స్‌లో అంచనాలు మరింత పెరుగుతాయని తెలుస్తోంది. పైగా ఈ సినిమాలో మెగాస్టార్ పాత్రల్లో చాలా వేరియేషన్స్ ఉంటాయట. అలాగే, ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందట. చిరును కొత్తగా చూపించాలనే ఉద్దేశ్యంతో ఈ కథ రాసుకున్నారట బాబీ. కాగా ఈ సినిమాని కెవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాతలు వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కాగా గతంలో చిరు, బాబీ కాంబినేషన్‌లో వచ్చిన వాల్తేరు వీరయ్య మంచి విజయం సాధించింది. థమన్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు.



## జాక్ స్పారోగా ఆరోసారి?

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను విశేషంగా అలరించాయి 'పైరేట్స్ ఆఫ్ ది కరీబియన్' సినిమాలు. నిధి అన్వేషణలు, మత్స్యకన్యలు, మరణాన్ని సైతం తప్పించే పవిత్ర జలాల కోసం చేసే సాహసాలు.. ఇలా ఈ సినిమాలన్నీ వింతలు, విశేషాలతో ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. ఇప్పటివరకూ ఈ సిరీస్‌లో 5 సినిమాలు రాగా, వేటికవే ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కథలు ప్రేక్షకులకు దగ్గరవడానికి మరో కారణం జానీ డెప్. జాక్ స్పారోగా ఆయన ఆహార్యం, నటన గిలిగింతలు పెడుతూనే అలరించాయి.

ఇప్పుడు ఈ సిరీస్‌లో 6వ చిత్రానికి రంగం సిద్ధమైంది. జాక్ స్పారోగా జానీ డెప్ మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచనున్నారట. ఈ విషయాన్ని నిర్మాత జెర్రీ బ్రూక్ హైమర్ తెలిపారు. ప్రస్తుతం జానీ డెప్‌తో చర్చలు జరుగుతున్నాయని, అలాగే స్క్రీన్‌ప్లే పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అన్నీ కుదిరితే జాక్ స్పారోగా జానీ డెప్ మరోసారి దర్శనమిస్తారని వివరించారు. అయితే, ఆరోభాగంలో కథానాయకుడిగా ఆయనకు పాత్ర ఉండకపోవచ్చని తెలుస్తోంది. మార్గట్ రాబీ ప్రధాన పాత్రలో కనిపించనుండగా, జానీ డెప్ సహాయ పాత్రలో నటిస్తారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాలి.

జానీ డెప్ తొలిసారి 'పైరేట్స్ ఆఫ్ ది కరీబియన్: ది కర్స్ ఆఫ్ ది బ్లాక్ పెరల్'లో నటించారు. తర్వాత వచ్చిన నాలుగు చిత్రాల్లో తనదైన నటనతో మెప్పించారు. 2017లో ఐదో భాగంరాగా, గత చిత్రాల స్థాయిలో అది మెప్పించలేకపోయింది. అయినా కూడా ఈ సిరీస్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. 2018 నుంచి ఆరోభాగంపై వార్తలు వస్తూనే ఉన్నాయి. మరి ఈ మూవీ ఎప్పుడు పట్టాలెక్కుతుందో చూడాలి.








## 'హీరోస్' హెడెన్ హఠాన్మరణం

ప్రముఖ హాలీవుడ్ నటి.. సూపర్ హిట్ వెబ్ సిరీస్ 'హీరోస్' ఫేమ్ హేడెన్ పానెటెర్ 36 ఏళ్ల వయస్సులో హఠాన్మరణం చెందారు. ఆమె పుట్టినరోజు (ఆగస్టు 21)కు నాలుగు రోజుల ముందు విషాదం చోటుచేసుకుంది. హేడెన్ ఇక లేరనే వార్తను ఆమె ప్రతినిధి మీడియాకు అధికారికంగా వెల్లడించారు. ఆదివారం నటి కన్నుమూసినట్టు తెలిపారు. అయితే, ఆమె మృతికి గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. ప్రస్తుతం అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 1989 ఆగస్టు 21న న్యూయార్క్‌లో జన్మించిన హెడెన్.. 11 నెలల వయసులోనే ఓ ప్రకటనలో నటించారు. 1994లో బాలనటిగా కెరీర్ ప్రారంభించారు. 'హీరోస్' సిరీస్‌లో క్లేర్ బెన్నెట్ పాత్రతో అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత 'నాష్‌విల్లె', 'రిమెంబర్ ది టైటాన్స్', 'స్క్రీమ్ 4' వంటి హిట్ సినిమాలతోపాటు టీవీ షోల్లోనూ మెప్పించారు. ఈ ఏడాదే ఆమె 'దిస్ ఈజ్ మీ: ఎ రెకనింగ్' పేరుతో తన ఆత్మకథను విడుదల చేశారు. చిన్న వయసులోనే సినీ పరిశ్రమలోకి రావడంవల్ల ఎదుర్కొన్న సవాళ్లు, మానసిక ఒత్తిడి, అడిక్షన్ సమస్యల గురించి అందులో ఆమె ప్రస్తావించారు. –

## జీవోడబ్ల్యు వీఎఫ్ఎక్స్‌పై త్రివిక్రమ్ వర్క్యౌట్స్

దర్శకుడు త్రివిక్రమ్, ఎన్టీఆర్‌తో చేయబోయే సినిమా కథపై కసరత్తులు చేస్తున్నారు. ఎన్టీఆర్‌కి భుజం గాయం కారణంగా షూటింగ్ డేట్ పోస్ట్‌పోన్ అయింది. ఈ మధ్యలో త్రివిక్రమ్ స్క్రిప్ట్ బెటర్‌మెంట్స్‌పై వర్క్ చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలుగు తెరపై ఇప్పటివరకు చూడని ఓ భారీ ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసేలా త్రివిక్రమ్ విఎఫ్ఎక్స్‌పై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారట. 'డ్రాగన్' తర్వాత ఎన్టీఆర్ చేయనున్న సినిమా కావడం, పైగా తారక్ కెరీర్‌లోనే భారీ ప్రాజెక్ట్‌గా నిలిచే అవకాశాలు ఉండటం, అన్నిటికీ మించి మైథలాజికల్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కనున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో.. త్రివిక్రమ్ అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పైగా త్రివిక్రమ్ డ్రీమ్ ప్రాజెక్ట్ ఈ 'గాడ్ ఆఫ్ వార్' సినిమా. కాగా సుబ్రహ్మణ్య స్వామి కథతో పాటు.. సుబ్రహ్మణ్య స్వామి పాత్రలోని దైవత్వాన్ని బలంగా చూపించే విధంగా త్రివిక్రమ్ ప్రస్తుతం స్క్రిప్ట్‌లో మార్పులు చేస్తున్నట్టు టాక్. కాగా ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం అత్యంత భారీస్థాయిలో రూపొందుతోంది.

